నేటి దినపత్రిక
సూర్య
గురువారం
4 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



# అభివృద్ధిని చూసి మళ్లీ ఆశీర్వదించండి..

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

గురజాల నియోజకవర్గ అభివృద్ధిని చూడండి.. మళ్లీ నన్ను ఆశీర్వదించండి.. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చగలిగాను. సాగు తాగునీటికి ఇబ్బంది లేకుండా విశ్వ ప్రయత్నం చేస్తున్నాను. కృష్ణా జలాలను పలనాడు వాసులకు అందించిన ఘనత ఘనత వైసిపి ప్రభుత్వానిదే.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గురజాల నియోజకవర్గం రూ.3471 కోట్లతో అభివృద్ధి చేయగలిగాను. 2019లో ప్రజల దీవెనలతో అఖండ మెజారిటీతో విజయం సాధించాను. వారి రుణం తీర్చుకోగలిగాను. ఇంకా అనేక సమస్యలు మిగిలి ఉన్నాయి. వాటిని కూడా జగన్మోహన్ రెడ్డి సహకారంతో చేయగలనన్న నమ్మకం ఉందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి పాలనలో జవాబుదారి తనముంటేనే అభివృద్ధి చేయగలుగుతామని ఎమ్మెల్యే కాసు అన్నారు. 2019 ఎన్నికలకు ముందు హైదరాబాదులో గురజాల నియోజకవర్గంలో పుట్టి పెరిగిన అనేక ఉన్నత పదవులు అలంకరించి ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారని,, హైదరాబాదులో సమావేశం జరగడం జరిగిందన్నారు. మన ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వాగ్దానం చేశానన్నారు. ఆ మేరకు వారికి మాట ఇచ్చిన విధంగా 95% చేయగలిగాను అని చెప్పుకొచ్చారు. ఇలాంటి తరుణంలో ప్రతి సంవత్సరం వారికి అభివృద్ధి గురించి తెలియజేయాలని భావించానని, అయితే కరోనా కారణంగా కలవలేకపోయామన్నారు. ఏడాది అందరిని పిలిపించి గురజాల నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీన మిగతా 3వ పేజీలో

- జవాబుదారీతనం లక్ష్యంగానే అడుగులు
- ఎన్ఆర్‌జి కుటుంబాలకు ఆహ్వానం
- రూ.3471 కోట్ల అభివృద్ధి చూడాలి
- నిర్మిస్తున్న మెడికల్ కళాశాల ఆవరణలో జనవరి 14 మధ్యాహ్నం లంచ్ ఏర్పాటు
- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడి

# అధిష్టానం పై ధిక్కార స్వరం...!?

- ఒక్కొక్కరుగా గళం విప్పుతున్న నేతలు
- గోపిరెడ్డికి సీట్ ఇవ్వొద్దని అధిష్టానం పై ఒత్తిడి
- అంబటిని మార్చాలని సత్తెనపల్లి నేతల లెటర్లు
- ఇప్పటికే చిలకలూరిపేట సీటు మార్చిన అధిష్టానం
- గురజాల సీటు కోసం ఎమ్మెల్యే కాసు, ఎమ్మెల్సీ జంగా పోటీ
- నేడు సీఎంతో కృష్ణదేవరాయలు భేటీ...!
- భేటీతో కొలిక్కి రానున్న పల్నాడు ఎమ్మెల్యేల సీట్లు ఖరారు
- సుదీర్ఘ కసరత్తు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఎన్నికల ఆట మొదలవబోతోంది. ఫిబ్రవరి 6 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుందన్న ప్రచారం నేపథ్యంలో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా అధికార వైసిపి గత కొన్ని రోజులుగా చేపడుతున్న సీట్ల కసరత్తులో వినూత్న మార్పులు చోటుచేసుకుంటున్న క్రమంలో వైసిపి నేతలు అధిష్టానంపై దిక్కర స్వరాలు వినిపించే పరిస్థితులు నెలకొంటున్నాయి. మొదటి నుంచి పార్టీకి లాయలుగా ఉన్న వారికి సైతం సీటు దక్కకపోవడంతో వారు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు ఎమ్మెల్యే బాబు అధిష్టానం పై ఆరోపణఅస్త్రాల సంధించారు. వైసిపి అధిష్టానం కు ఎస్సీ బీసీ స్థానాల్లోనే మార్పు చేయాలనిపించుకోవడం బాధాకరమన్నారు. విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కు కూడా సీటు లభించకపోవడంతో ఆయన ఆగ్రహంతో ఉన్నారు. కొందరు కార్పొరేటర్ ను కూడా రాజీనామా చేయించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు మార్పు చేసిన అనేక నియోజకవర్గాలలో అధిష్టానం పై దిక్కార స్వరం వినిపిస్తున్నారు. కొందరు ఏకంగా పార్టీ మారుతున్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఏకంగా కాంగ్రెస్ లోకి వెళ్లి పోతున్నారు. ఈ నేపథ్యంలో పల్నాడు ప్రాంతంలో కూడా మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చిలకలూరిపేట అభ్యర్థి విడుదల రజిని గుంటూరు వెస్ట్ కు మార్చిన అంతే స్పీడుగా చిలకలూరిపేటకు మల్లెల రాజేష్ నాయుడు దించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంటున్నా అనేక పరిణామాలు ఇప్పటికే కొన్ని సీట్లు మార్పులు చేశాయి. దీంతో అక్కడ పార్టీ కేడర్ లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ధీమాతో ఉన్న మమ్మల్ని ఉలవలు పలములు చేయడంతో విజయ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి అన్న ఆరోపణలు కూడా విలువత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తవారికి క్యాడర్ సహకరించే అవకాశాలు మిగతా 3వ పేజీలో





# ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ, ఒప్పంద ఉద్యోగి

**రూ.లక్షల్లో జీతాలు.. అయినా కక్కుర్తే**
**లంచం ఇవ్వనిదే ఫైల్ కదలదు**
**అదనపు ఆదాయం కోసం అడ్డదారులు**

**రాజుపాలెం, మేజర్ న్యూస్**

కొందరు పేరుకే ప్రభుత్వ ఉద్యోగులు. అడిగినంత లంచం ఇవ్వకపోతే పనిచేయకపోగా కాళ్లరిగేలా తిప్పుకుంటారు. అవినీతి జలగలై పట్టి పీడిస్తారు. లంచం ఇస్తేనే పనిచేస్తారు. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేని కొందరు ఏసీబీని ఆశ్రయిస్తుండడంతో కొందరు అవినీతి అధికారులు ఏసీబీకి చిక్కి కటకటాల పాలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించి వారి భరతం పడుతోంది. మండలంలో ఏపీ సీపీడీసీఎల్ ఏఈతో పాటు మరో ఒకరు ఓ రైతు వద్ద లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. ఏఈ విజ్ఞాన్ ప్రసాద్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి షఫీ మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన చెందిన రైతు వద్ద రూ.45 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయారు. రైతు సరికొండ వెంకటేశ్వరరాజు పొలంలో బోరు మిగతా 3వ పేజీలో

## వైభవంగా జరిగిన పడిపూజ మహోత్సవం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెన పల్లి రూరల్ మండలం పరిధిలోని నందిగామ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవదుర్గ పడిపూజ కార్యక్రమాలు. గత 41 రోజులుగా జరుగుతున్నాయి. భవాని మాలాదారులు అందరు అఖండ దీప జ్యోతులను తీసుకొని, గ్రామంలోకి గ్రామోత్సవంగా బయలుదేరి వచ్చారు. గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఆనందంగా అమ్మవారిని దర్శించుకొని ఆనందం పొందారు. అమ్మవారి కృపా కరుణాకటాక్షాలు గ్రామ ప్రజల పై ఉండాలని కోరుకుంటూ.... సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. భవానీ మాలాదారులు అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని అర్చక స్వామి, గురు స్వామి మోతే పురుషోత్తమ శర్మ తెలిపారు. గత 25 సంవత్సరాలుగా అమ్మవారి అనుగ్రహం చేత ఇటువంటి కార్యక్రమాలు మా గ్రామంలో నిర్వహించబడుతున్నాయని అర్చక స్వామి తెలిపారు.

## రాక్షస పరిపాలన నుండి విముక్తి కల్పిద్దాం పట్టణ ప్రజలకు "కన్నా" పిలుపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, 24వ వార్డులో "బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. "కన్నా" 24వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి "మేనిఫెస్టో లోని" అంశాలను ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి, నియోజకవర్గానికి నియంత, రాక్షస పరిపాలన నుండి విముక్తి కల్పిద్దాం అని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలినేడి రామస్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు (బాబు), సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, పట్టణంలోని వార్డు అధ్యక్షులు, పార్టీ కౌన్సిలర్లు, నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నా సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి పలువురు చేరారు. ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నలబోతు మాణిక్యరావు, బొద్దుల సుందర్రావు ఆధ్వర్యంలో తొండపి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలు గుదేశం పార్టీలోకి చేరారు. ముజఫర్ బాజీ,బందెల బుడ, మాజీ ఎంపీటీసీ ఎస్కే బాబు,డి బాజీ, ఎస్ కే సుభాని, నిమ్మకాయల కాసిం , ఎస్ కే బాజీ, షేక్ చింతపల్లి దరియా తెలుగుదేశం పార్టీలో చేరిన సంద`ర్భంగా వారికి, కన్నా లక్ష్మీనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. "కన్నా" మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకా లకు చరమగీతం పాడే సమయం తొందరలోనే ఉందని, ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం మీద విసుగు చెంది ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా బడుగు,బలహీన, మైనారిటీ వర్గాలకు అండగా ఉంటుం దని పార్టీలో చేరిన వారికి కూడా అండగా ఉంటానని కన్నా చెప్పారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి








నరసరావుపేట,మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీకార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిసందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి టిడిపి నాయకులు పులామాలలువేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని గా రచయిత్రి గా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12 న దేశంలో బహుజ నులకు మ్మొట్టమ్మొదటి పాఠశాల ప్రారంభిం చారు.సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి సావిత్రి బాయి పూలే.కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు నరస రావుపేట నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు తిరుమల కొండ నరసింహారావు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దమ్ముటి మల్లి కార్జున,కొక్కిరాల గంగాధర్, చారి, బసవేశ్వర రావు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, మంగరాజు, అంకమ్మ, అనిల్, సెల్వరాజ్, రమాదేవి, నాగలక్ష్మి, శ్రీనివాసరావు, నారాయణ, జి శ్రీనివాసరావు, అంకమ్మరాజు, శంకర్, అంకాలు, రంగయ్య, బాల య్య, కోటేశ్వరరావు.. మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### బీసీ సంఘాల ఆధ్వర్యంలో...

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, వెంగళరెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల నందు సావిత్రిబాయ్ పూలే 193 వ జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య సమితి నియోజకవర్గ అధ్యక్షుడు వేముల కొండయ్య మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సవిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావు లందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలసున న్నారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమిం చిన నాయకి, గొప్ప రచయిత్రి. మంచి వక్త.. కుల ం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవ యిత్రి అని కొనియాడారు. అనంతరం పాఠ శాల బాల–బాలికలకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో చింకా అంకమ్మరావు, ప్రత్తిపాటి హరే కృష్ణ, పిక్కలి శివ,గుంజి విజయ్,షేక్ చిన్న షరీఫ్, కంటూ వెంకట రామ య్య, విప్పర్ల కొండ లు,చిం తపల్లి లాజరు,దుద్దిల్ల జగన్నాథం, కలిదిండి సతీష్ రాజు, గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి పాఠ శాల ఉపాద్యా యురాలు కె.రిబ్కా, పి.శివజ్యో తి, కె.విజయ కుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### "హెల్ప్" ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

సత్తెనపల్లి పట్టణం లోని సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలికల వసతి గృహమునందు "హెల్ప్" ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల బాలికల వసతి గృహ అధికారి పి రాణిమ్మ మాట్లాడుతూ... బాలిక విద్యకు అడుగులు వేసి బాల –బాలికల భవిష్యత్తు దిశను మార్చివేసి, స్త్రీల విముక్తి కోసం పోరాడిన మహనీయురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ... మహిళలు, బాలికల హక్కులు కోసం పోరాటం చేయటమే కాకుండా నేటి సమాజంలో కండక్టర్ నుంచి అంతరిక్షం వరకు అనేక రంగాలలో బాలికలు, మహిళలు ఉంటున్నారంటే దానికి ప్రధాన కారణం క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే లాంటి మహనీయురాలి త్యాగఫలమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీలత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



### జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో...

సావిత్రి బాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయని దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లిలో బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సావిత్రి బాయి పూలే 193 వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలువురు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంకాళి వెంకట్రావ్, వర్ల వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి రామకృష్ణ, నందిగం గురవయ్య, చిట్టిబాబు, కొరబండి రాబర్ట్, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### కేవిన్‌ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ....

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్ పిడుగు రాళ్ల, కొండమోడు లోని కె.యన్.ఆర్ విద్యాసంస్థల యందు తొలి మహిళ మహిళా ఆదర్శ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు,బాడిస మస్తాన్ రావు సావిత్రిబాయి చిత్రపటానికి పూలంకృతులతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య పునాదులు ఇంకా బలపడని రోజుల్లో యావత్ భారతదేశ మహిళా లోకానికి నిర్దేశం చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా జ్యోతిరావు పూలే శ్రీమతి సావిత్రిబాయి పూలే అని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాదినేని నరసింహారావు,సి హెచ్ శ్రీనివాసరావు,జె వీరాంజనేయులు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు మహిళా అధ్యాపకులు శ్రీమతి కోనేటి ప్రసన్న,షేక్ రజియా బేగం,డి. నాగమల్లేశ్వరి ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు వితరణ

మాచర్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు డేర్ ప్రాజెక్టు ద్వారా రోటరీ క్లబ్ ఆఫ్ డెక్కన్ హైదరాబాద్ వారి యొక్క సహకారంతో మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు1లక్ష 50 వేల రూపాయలు విలువ చేసే బెంచీలను బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా కెసిపి జనరల్ మేనేజర్ రమణ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు.సీనియర్ రొటేరియన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య మాట్లాడుతూ విద్యార్థు లు చదువుతోపాటు క్రీడలలో కూడా ఉన్నతంగా ఎదగాలని, తద్వా రా



శారీరక దృఢత్వం కలిగి ఉంటాం ˇన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అసిస్టెంట్ గవర్నర్ ప్రోగ్రాం కన్వీనర్ ఇక్కుర్తి శంకర్ తెలిపారు. సెక్రెటరీ పఠాన్ నాగుర్ వలి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాయల్ మేరీ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి బెంచీలను బహూకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డేర్ ప్రాజెక్ట్ చైర్మన్ త్రిపురనేని మురళి, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, సెక్రెటరీ పటాన్ నాగూర్ వలి ట్రెజరర్ పందిరి నరసింహారావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ ఎలక్ట్ నిమ్మగడ్డ సురేఖ, జాగృతి ఆర్గనైజేషన్ మెంబర్స్,రోటరీ క్లబ్ సభ్యులు, కర్నాటి శ్రీనివాసరావు, పెట్రోల్ బంక్ ప్రసాదు, గోనుగుంట్ల రామ్మూర్తి, చందోలు నాగేశ్వరరావు, చెరుకూరి నరసింహారావు, బంగారు బాబు, పోలూరి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి మళ్లీ ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఎన్ ఆర్ జి ( నాన్ రెసిడెన్స్ గురజాల ) సమావేశం ఏర్పాటు చేసి చేసిన అభివృద్ధిని తెలియజేయాలనుకున్నానన్నారు , వారు కూడా తమ ప్రాంత అభివృద్ధిని ఇతర ప్రాంతాల వారికి తెలియజేసే విధంగా కరించమని కోరనున్నట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తెలియజేశారు.

## ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ, ఒప్పంద ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వేసుకున్నాడు. దానికి విద్యుత్ కనెక్షన్ కోసం మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని మండల ఏఈ విజ్ఞాన్ ప్రసాద్ వద్దకు వచ్చాడు. దీంతో విద్యుత్ కనెక్షన్ కోసంరూ.45 వేలు ఇస్తేనే కనెక్షన్ ఇస్తామని తెలిపారు. దీంతో రైతు వారు అడిగిన రూ.45 వేలు ఇస్తానని ఒప్పుకున్నాడు. అయితే లంచం ఇవ్వడం ఇష్టంలేక గుంటూరు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె, డీఎస్పీలు ఎన్ సత్యానందం, టీవీవి ప్రతాప్ కుమార్ ఆరుగురు సిఐలు ఒక ఎస్సై, సిబ్బంది బుధవారం రెడ్డిగూడెం గ్రామానికి చేరుకున్నారు. వలపన్ని లంచం తీసుకుంటున్న ఇద్దరిని పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## అధిష్టానంపై ధిక్కార స్వరం...!?

(మొదటి పేజీ తరువాయి)

మృగ్యం అని భావిస్తున్నారు. నరసరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మార్చాలని అధిష్టానం పై తీవ్ర ఒత్తిడి వ్యక్తం అవుతుంది. ఒకవేళ అతనిని కొనసాగిస్తే మా దారి మేము చూసుకుంటామని కూడా హెచ్చరిస్తున్నారు. ఇప్పటికి రెండు దఫాలుగా పార్టీకి సేవ చేస్తున్న అనేక మందికి అవకాశం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై అనేక అవినీతి ఆరోపణలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన మార్పు అనివార్యమని భావిస్తున్నారు. అయితే సీటు నాకే ఖరారు అయిందని ఇటీవల ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరావు చెప్పుకుంటున్న నేపథ్యంలో ఆయన వ్యతిరేకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అధిష్టానం పై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇదిలా ఉండగా సత్తనపల్లి ఎమ్మెల్యే మంత్రి అంబటి రాంబాబు పై కూడా విజయసాయి రెడ్డికి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈసారి అప్పటికి సీటు ఇవ్వొద్దని కూడా కోరినట్లుగా తెలుస్తోంది. పలనాడు ప్రాంతంలోనే అత్యంత ముఖ్యంగా భావించే గురజాల నియోజకవర్గం సీటు కోసం ఒకవైపు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, మరోవైపు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పోటీ పడుతున్నారు. నియోజకవర్గాన్ని 3471 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రజా తీర్పు తనకే అనుకూలంగా ఉందని 61 శాతం ప్రజామోదం తనకే ఉందని, సర్వేల ప్రకారం సీట్ నాకు దక్కే అవకాశం ఉందని కాసు మహేష్ రెడ్డి వెల్లడిస్తున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, నియోజకవర్గాన్ని అత్యంత అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేగా గురజాల నియోజకవర్గంలో నాకు పేరు ఉందంటూ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి చెప్పుకొచ్చారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు బీసీలను వైసిపి పార్టీ వైపు మళ్ళించింది నేనేనని.. ఈ విషయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా తెలుసని.. బీసీ పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తనకే సీటు ఎవరికి ఇస్తారు అన్న భావనతో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఉన్నారు. సీట్ విషయంలో ఇలా పోటీ పడుతున్న నేపథ్యంలో ఎవరికో ఒకరికి సీటు వచ్చే అవకాశం ఉంది. సీటు వచ్చిన వ్యక్తికి, సీటు కోసం పోటీబడ్డ నేతలు మద్దతిస్తారా అన్న ప్రశ్న కూడా ఉదయిస్తుంది. అధిష్టానం త్వరితగతిన సీట్ విషయం తేల్చకపోతే ప్రతి నేత నుండి దిక్కార స్వరం వినిపించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, నరసరావుపేట పార్లమెంట్ సీటు విషయం కూడా సందిగ్ధత నెలకొంటున్నట్లుగా సమాచారం అందుతుంది. నేడు ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ కృష్ణదేవరాయలు ముఖ్యమంత్రితో భేటీ కానున్న నేపథ్యంలో సీటు మార్పులు కూడా జరిగే అవకాశం ఉందని కూడా భావిస్తున్నారు. కృష్ణదేవరాయలను గుంటూరు లేక విజయవాడ పార్లమెంటు స్థానానికి వెళ్లాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. నరసరావుపేట ఎంపీ స్థానాన్ని బీసీల కేటాయిస్తే ఎలా ఉంటుందన్న భావన కూడా అధిష్టానంలో వ్యక్తం అవుతుందని తెలుస్తోంది. నరసరావుపేట మినహా గుంటూరు వెళ్ళనని కృష్ణదేవరాయలు తేల్చి చెబుతున్నట్లుగా సమాచారం అందుతోంది. అవసరమైతే అసెంబ్లీ బర్ల కూడా దిగుతాను.. అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా సీట్ల కేటాయింపులో వైసిపి అధిష్టానం పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.

## ఫ్లైఓవర్ వద్దు అండర్ బ్రిడ్జి వేయండి



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** కేసానుపల్లి దాచేపల్లి గ్రామాల మధ్యలో ఉన్న రైల్వే గేటు వద్ద నూతనంగా మంజూరైన రైల్వే బ్రిడ్జి వద్దంటూ స్థానికులు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దానివల్ల ఇళ్లకు వ్యాపారాలకు ఇబ్బంది కలుగుతుందని చాలామంది నష్టపోతారని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానని తన వంతు సాయం చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు.

## సమస్య పరిష్కారమయ్యే వరకు అలుపెరుగని పోరాటం: ఏఐటీయూసీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన సమస్యలు పరిష్కరించే వరకు సంపూర్ణం మద్దతును తెలియజేస్తున్నట్లు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం నాడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి దిగటం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలప్పుడు కార్మికులకు ఇచ్చిన ప్రధాన సమస్యలైన కనీస వేతనాలు అమలు చేయుట, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయుట, రెండు ముఖ్యమైన అంశాలను ఇంకా కార్మికుల అనేక సమస్యలను మీ అన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే పరిష్కరిస్తానని మన సమస్యలు మనం పరిష్కారం చేసుకుందాం. మీ అన్నను ఆశీర్వదించండి గెలిపించండి అని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని కనీస వేతనం అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి గైడ్ లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం మా వల్ల కాదని ఈ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు మొండి చేయి చూపిన నేపథ్యంలో అనేక దఫాలుగా అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వం పరిష్కారం దిశగా వెళ్లకుండా వాయిదాలపై వాయిదాలు వేస్తున్న నేపద్యంలో మునిసిపల్ కార్మికులు అనివార్యంగా సమ్మెలోకి వెళ్ళవలసి వచ్చిందని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల పరిస్థితులు చూసినటువంటి ముఖ్యమంత్రి ఇంత దీనావస్థలో కష్టపడి పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి నీళ్లు చల్లుకోవాలి అన్న ముఖ్యమంత్రి అదే కార్మికులపై వారి ఎమ్మెల్యేల చేత దౌర్జన్యం చేయించటం అవమానకరంగా వారిని మాట్లాడడం చాలా దుర్మార్గం అని రాష్ట్ర ముఖ్యమంత్రికి వారి ఎమ్మెల్యేలకు ఇది తగదని ఆయన అన్నారు. ఏది ఏమైనా వామపక్షాలు ప్రజాసంఘాలు ఈనాడు జరుగుతున్న అంగన్వాడీల మున్సిపల్ కార్మికుల ఉద్యమానికి వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమ్మె దీక్షా శిబిరంలో ఏఐటియుసి వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము,ఆర్. వందనం,ఎ. పవన్ కుమార్, సంపెంగుల రాజు పచ్చి గొర్ల ఏసు రాచపూడి ఏసు పాదం, కంచర్ల కోటేశ్వరరావు, సంపెంగుల వెంకట్రావు, ఇశ్రాయేలు, నాగరాణి, దేవమ్మ, మార్తమ్మ కార్మికుల ఎక్కువ సంఖ్యలు తదితరులు సమ్మె దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



**పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యడవల్లి కొండలు గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయు రాలు. కుల మతాలక తీతంగా మహిళ లకు మొదటి పాఠశాల స్థాపించిన,సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని,ఆమె విద్య ద్వారానే స్త్రీఅభిరుద్ధి సాధ్యపడుతుందని నమ్మి భర్తతో 1848 జనవరి1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు,పట్టణ ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా, రాష్ట్ర బిసి నాయకులు కంభంపాటి రాము, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ దూదేకుల సలీం, పట్టణ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాసరావు, కేగర్ల గిరి, సైదా, సయ్యద్ ఆరిఫ్, కర్పూరపు కోటేశ్వరావు, ఆరేటి సురేష్,దేవల్ల దుర్గారావు, జేమ్మిశెట్టి రామకృష్ణ, నడికోట సత్యనారాయణ, దూదేకుల బాషా, దూదేకుల సిలార్, దేవల్ల తిరుపతిరావు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా... అధైర్య పడవద్దు : మల్లెల రాజేష్ నాయుడు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పసుమర్రు గ్రామం వింజనంపాడు రోడ్డు మార్గంలోని ఎస్సీ కాలనీలో బుధవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటల్లో కాలిపోయిన ఇంటిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను అడిగి ప్రమాదానికి గాల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంటల్లో కాలిపోయిన సామాగ్రిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ప్రమాదంలో హాస్పిటల్ ఖర్చులు భరిస్తానని తానే భరిస్తానని.. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ దరియావలి వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్ , పోలిశెట్టి మస్తాన్, పంగులూరి వెంగళరాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ సాపా సైదావలి, ఏసురత్నం, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

**పసుమర్రు గ్రామంలో విస్తృత పర్యట**

ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు పసుమర్రు గ్రామంలో పర్యటించారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద అభివృద్ధి పనులు ప్రారంభించాలని తన సొంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యలు స్థానికులు రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకురాగా విద్యుత్ శాఖ ఏడీఈని పిలిపించారు. గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పాత లైన్ల స్థానంలో నూతన విద్యుత్ లైన్లు మార్చాలని సూచించారు. ఎస్సీ కాలనీ శ్మశానవాటికను పరిశీలించారు. రెవెన్యూకు సంబంధించి నెలకొన్న సమస్యను సత్వరమే పరిష్కరించాలని రాజేష్ నాయుడు చిలకలూరిపేట తహశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ముస్లిం మైనార్టీల నివాస ప్రాంతంలో పెండింగ్ ఉన్న సీసీ రహదారుల సమస్య స్థానికులు రాజేష్ నాయుడు దృష్టికి తీసుకురాగా సత్వరమే ఆయా పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ దరియావలి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్, పోలిశెట్టి మస్తాన్, పంగులూరి వెంగళరాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ సాపా సైదావలి, ఏసురత్నం, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే193వ జయంతి సందర్భంగా శాసనమండలి ప్రభుత్వవిప్ జంగా కృష్ణమూర్తి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే అని స్త్రీలకు విద్య నేర్పించి, వారి హక్కుల కోసం పోరాడిన సంఘసంస్కర్త, రచయిత, దార్శనికురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఆమె193వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, బిసి నాయకులు, పల్నాడు బలహీనవర్గాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# బంగారు తల్లి 2.0 ఆడపిల్ల పుట్టుకలో ఉజ్వల భవిష్యత్తు



నరసరావుపేట,మేజర్‌న్యూస్: బంగారు తల్లి పథకం పేరు తో పుట్టిన ఆడపిల్లకు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పుట్టిన రోజు వేడుకలు జరుపు కునేలా వారి ఫోటో తీసి ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది మొత్తం బంగారు తల్లి 2.0 పేరుతో ఓ పండగ రోజు జరుపుకునేలా రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ తెలిపారు. బుధవారం నరసరా వుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన ఆడపిల్లకు తల్లిదండ్రులు సంతోషంగా ఉండేలా ఆసుపత్రి యాజ మాన్యం బంగారు తల్లి 2.0 వేడుకలను చేశారు. నేటి నుంచి జిల్లాలో ఏ విధంగా అమలు చేస్తున్నట్లు తెలి పారు. తొలత బాలింతల అప్పుడే పుట్టిన బిడ్డల తో (ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి) పాటు కేకును కట్ చేసి పెట్టారు, ఆడపిల్లకు గుర్తింపు కార్డును తల్లికి ఇచ్చారు.ఈ కార్యక్ర మం గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం, బుధవారం, పట్టణ ప్రాంతాల్లో గురువారం, శుక్రవారం ప్రత్యేకం గా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మహిళా వివక్షత చూపరాదని అందుకోసమే ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు నేడు తెలిపారు. ఆసుపత్రి నుంచి ఆ బిడ్డను తల్లిదండ్రులు తీసుకువెళ్లిన తర్వాత అంగన్వాడి స్కూల్లో ఏర్పాట్లు ఐసిడిఎస్ అధికారులు చేయనున్నారు, అక్కడి నుండి నేరుగా 1 నుంచి 5 తరగతి వరకు ప్రాథమిక విద్య, ఆ తర్వాత 6 నుంచి పదవ తంగతి వరకు, ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ చదివే వరకు వారికి ప్రభుత్వం అన్ని వసతులు వనరులు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు.ఆడపిల్లలు సంరక్షణ బాధ్యతలను తల్లి దండ్రులతో పాటు ప్రభుత్వం అధికారులు ఆసుపత్రి వైద్య సిబ్బంది నుంచి మొదలు కొని అంగన్ వాడి సెంటరు వరకు అన్ని ఆడపిల్లలను అందరూ సంతోషంగా ఉందని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బంగారు తల్లి 2.0 కార్యక్రమం ఒక్క పల్నాడు జిల్లాలోనే జరుగుతుందని గుర్తు చేశారు. బంగారు తల్లి 2.0 కార్యక్రమంలో ఆడపిల్ల పుట్టగానే ఆసుపత్రి నుంచి వైద్యులు తల్లిదండ్రులతో ఫోటో తీయించి పంపాలని సూచించారు.ఆ తర్వాత ప్రత్యేక పాంప్లెట్ వేయించి బంగారు తల్లి పథకంలో ఆడపిల్లలకు వర్తింపజేసే పథకాల వివరాలను ఇందులో నమోదు చేసి, ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులందరికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో ఏ కార్యక్రమం చేపట్టినా డాక్టర్ గా సేవలందిస్తూనే, ఒక సామాజిక వాదిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రతి ఒక్క కార్యక్రమానికి తగిన సహకారం అందిస్తారని, జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాలో ఏ ఒక్క ఆడపిల్ల పుట్టినా నిరాదరణకు నోచుకోకుండా బంగారు తల్లి 2.0 ప్రోగ్రాం కొనసాగించేలా కలెక్టర్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఆడపిల్ల పుట్టినందుకు వారి తల్లిదండ్రులు ఇష్టంగా చూసుకునేలా ఈ కార్యక్రమం రూపొందించ బడుతుందని వెల్లడించారు.ఇటువంటి పథకాన్ని పల్నాడు జిల్లాలో అమలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పల్నాడు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, డి సి హెచ్ ఓ సి.హెచ్. రంగారావు, స్థానిక వైద్యులు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవి పార్ధవ దేహానికి నివాళులర్పించిన మర్రి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్టిపాడులో వైసిపి నాయకులు దేవరపల్లి రవి మంగళవారం రాత్రి స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి గృహానికి వెళ్లి పార్ధీవ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# కంటెపూడిలో ముగ్గుల పోటీలకు భారీ స్పందన





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు గ్రామస్థాయిలో విశేష స్పందన లభిస్తుంది. మండల పరిధిలోని కంటెపూడి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన పోటీలకు 243 మంది మహిళలు హాజరయ్యారు. గ్రామంలోని సిసి రోడ్లన్నీ రంగవల్లులతో నిండిపోయాయి. పల్లెలకు ముందుగానే సంక్రాంతి శోభ వచ్చినట్లుయింది. మంత్రి అంబటి స్వయంగా ముగ్గులను పరిశీలించి ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి మీ ఇంటికే వస్తుందన్నారు. గ్రామస్థాయి విజేతలలో నుండి నుండి ఐదు మందిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. ఈనెల 12వ తేదీన మండల స్థాయి విజేతలతో సత్తెనపల్లి కేంద్రంలో భారీ స్థాయి ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో రూరల్ మండలం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,, వైయస్ ఆర్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు ఉన్నారు.

## చౌక్ బాల్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ ఏపీ చౌక్ బాల్ అసోసియేషన్ (ఇండియన్ చౌక్ బాల్ ఫెడరేషన్ అనుబంధం) 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు బుధవారం ఆవిష్కరించారు. చిలకలూరిపేట ఎన్.ఆర్.టి సెంటర్లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చౌక్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ మనోహర్, జాయింట్ సెక్రటరీ గురునాధ్, సెక్రటరీ ఫిలిప్ రాజు , పలువురు పీఈటీలు, వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైపీపీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం వైసిపి కార్యలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడారు. తొలుత ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోనే మెట్టమెదటి పి ఎ సి ఎస్ చే నిర్మించబడిన కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం



వినికొండ, మేజర్‌న్యూస్: శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శావల్యాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం లిమిటెడ్. వారు సుమారు 6 కోట్ల 65 లక్షల రూపాయల తో నిర్మించిన వేల్పూరు గ్రామ శీతల గిడ్డంగి కేంద్రం (కోల్డ్ స్టోరేజ్) ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి , నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు కృష్ణ దేవరాయులు , వినుకొండ శాసనస భ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , పెదకూర పాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు , జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు , అప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ , పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ . వారితో పాటు సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.. ముందుగా సభాధ్యక్షులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, భారతదేశంలోనే సహకార రంగంలో మొదటిసారిగా గ్రామీణ ప్రాంతంలో ఈ కోల్డ్ స్టోరేజ్ని నిర్మాణం చేసుకొని, ప్రారంభించుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే ఈ కోల్డ్ స్టోరేజ్ ను నూతన టెక్నాలజీని వినియోగించడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు... అలాగే ఈ గిడ్డంగు ల్లో కూడా రైతులకు అందుబాటు ధర లోనే అతి తక్కువ ధరలకే రైతులు తమ పండించిన పంటలను ఈ స్టోరేజ్ నందు నిలువ చేసుకోవచ్చని అలాగే జి డి సి సి బ్యాంకు ద్వారా కోల్డ్ స్టోరేజ్ నందు నిల్వ చేసిన తమ పంటలకు సులభంగా రుణాలు పొందవచ్చునని ఆయన తెలిపారు.అనంతరం నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు మాట్లాడుతూ, ఈ శీతలగిడ్డంగిని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ సహాకార సంఘాల ద్వారా రైతులకు అనేక రకాల ప్రయోజకత్వం ఉందని అన్నారు. అలాగే మన నియోజకవర్గంలోని వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణపనులకు ఇటీవలే ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేశారని గుర్తుచేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే మెట్టమెదటి సారిగా సహాకార సంఘం చే కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కి దక్కుదని అన్నారు. సుమారు6 కోట్ల 65 లక్షల రూపాయల తో నూతన పరిజ్ఞానం తో ఈ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానం చేయటం అభినందనీయమ న్నారు. అలాగే రాష్ట్రం లోనే అధిక గోదాము లు నిర్మించటం లో వినుకొండ 3వ స్థానం లో ఉందని ప్రశంసించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మేలు చేసిన ముఖ్యమంత్రి అని, అలాగే రైతుల మంచి కోరే ముఖ్య మంత్రుల లో ఆనాడు వైయస్ రాజశేఖర రెడ్డి ఐతే ఈనాడు జగన్మోహన్ రెడ్డి ని తెలిపారు. రైతుల కోసం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించి, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఎంతో మేలు చేస్తున్న ఈ ప్రభుత్వం పై తెలుగుదేశం పార్టీ వారు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి:ఎమ్మెల్సీ జంగా



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీలకు విద్య నేర్పించి,వారి హక్కుల కోసం పోరాడిన సంఘసంస్కర్త, రచయిత,దార్శనికురాలు,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా పట్టణం లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,బిసి నాయకులు, పల్నాడు బలహీనవర్గాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులపై లాఠీచార్జి సరైన పద్ధతి కాదు



నరసరావుపేట మేజర్‌న్యూస్:శాంతియుతంగా సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై లాఠీచార్జీ చేయడం సరైన పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తుంటే వారి డిమాండ్లను పరిశీలించకుండా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పోలీసులు చేత దాడి చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్వాడీల ధర్నాని టీడీపీ నేతలే చేపిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అనడం వారిని మరింత బాధ కలిగించింద న్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ధనదాహంతో విర్రవీగుతు న్నారు. గోపిరెడ్డి అవినీతి దెబ్బకి నరసరావుపేటలో ఇప్పటికీ ఆరుగురు మున్సిపల్ కమీషనర్లు మారారు. ఎమ్మెల్యే అనుచరులు ప్రభుత్వ భూముల కబ్జా,ఇసుక అక్రమంగా అమ్ముకుంటున్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పురపాలక సంఘ పరిధిలో పనిచేసే 98మంది ఔట్‌సోర్సింగ్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు రెండు యూనియన్ల ఆధ్వర్యంలో బుధ వారం సమ్మెలోకి వెళ్లడం జరిగింది. పట్టణ ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా కమిషనర్ రమణబాబు పర్మినెంట్ వర్కర్లతో దగ్గరుండి పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య పనులు చేయిం చారు. కాంట్రాక్ట్ వర్కర్లు సమ్మెలో ఉన్న కారణంగా శానిటేషన్ కార్యదర్శులకు, మేస్త్రీలకు, షాపుల యజమాను లకు కమి షనర్ రమణబాబు పలు సూచనలు చేశారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన కార్మికులు సమ్మెలో పాల్గొనడం లేదనిపట్టణంలోని మంచినీటి సరఫరాకు ఎటువంటి అంత రాయం కలగదని కమిషనర్ రమణబాబు తెలియజేశారు.

# పేదల చెంతకే వైద్యం

### ప్రతి పౌరుడి సమగ్ర ఆరోగ్య రక్షణే లక్ష్యం
### ఒకటవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం
### రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ప్రతి పౌరుని సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజల చెంతకే స్పెషలిస్ట్ ( ప్రత్యేక) వైద్యుల సేవలు తీసుకువచ్చామని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని ఒకటవ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామందికి తమ శరీరంలో ఏఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయట బయపడతాయని బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారం పర్య వ్యాధులు ఈ కోవకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్యాన్ని గడప వద్దకే చేర్చారన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, వైద్య సిబ్బంది నియామకం, ఇంటింటికి వైద్యని సేవల కార్యక్రమం ప్రారంభంతో పాటు ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యులనే గడపవద్దకే చేర్చేలా జగనన్న ఆరోగ్య సురక్ష 2వ దశ కార్యక్రమం అప్రతిహతంగా సాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, పేద వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు, ఏరియా వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయాలి:రామచంద్ర



నరసరావుపేట మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని రైతు సాధికార సంస్థ రీజనల్ కన్సల్టెంట్ రామచంద్ర అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రకృవ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ నందు ప్రకృతి వ్యవసాయ క్యాడర్స్ కి మోడల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ నుంచి సీనియర్ కన్సల్టెంట్ రామచంద్ర, రిజనల్ కోర్డినేటర్ వేంకట్రావు, రైతులు సాధికార సంస్థ టీం నుంచి రాజేష్, కమ్యూనిటైజేషన్ టీం నుంచి జానకమ్మ రావడం జరిగింది. రైతులకు ప్రకృతి వ్యవసాయ మోడల్స్ గురించి ఏ విధంగా అవగాహన కల్పించలి అని ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల యొక్క తలసారి ఆదాయం ఏ విధంగా పెరుగుపరచాలని తెలియజేయ్యడం జరిగింది. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పూర్తి స్థాయిలో రైతులు వద్దకి తీసుకొని వెళ్ళాలి అని తెలియజేసారు. మహిళా సంఘాల మీటింగ్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు కావాలని తెలియజేసారు. 2025 మార్చ్ వరకు ప్రతి గ్రామ సంఘము లో ప్రణాళికలు తయారు చేయాలనీ చెప్పడం జరిగింది. ఆ ప్రణాళిక అదారంగా ఈ సంవత్సరం అందరూ పని చేయాలని చెప్పడం జరిగింది రైతులు అందరికి కాషాయాలు అందుబాటు లో ఉంచాలని చెప్పడం జరిగింది. ఇప్పటి నుంచే మహిళా సంఘాల ద్వారా పిఎండిఎస్ కిట్స్ ప్లాన్ చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని చెప్పడం జరిగింది. నిరంతరం ఆదాయం వచ్చే మోడల్, ఏ గ్రేడ్ మోడల్, డ్రాట్ ప్రూఫ్ మోడల్ ప్రతి ఒక్క కేదర్ వేయాలి, రైతులతో వేయించాలని చెప్పడం జరిగింది. ప్రతి రైతు కు అధిక ఆదాయం వచ్చేలా చూడాలని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏడవ వార్డు ఆర్టీసీ కాలనీలో విద్యుత్ ఏడిఏ కార్యాలయం వెనుక వీధిలో 20లక్షల రూపాయల వ్యయంతో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఏర్పాటు చేయనున్న సీసీ రహదారి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంనిధులతో పట్టణంలో ఫేజ్ – 1లో 1 కోటి 13 లక్షల రూపాయల విలువైన పనులు, ఫేజ్ 2లో 5కోట్ల 71లక్షల రూపా యల అభివృద్ధి పనులను పట్టణంలో చేపట్ట నున్నట్లు వివరించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొ న్నారు. వార్డ్ కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతి దేవి, డీఈ తోట వెంకట రమణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన వారికి ఆర్థిక సాయం అందించిన జనసేన తోటరాజ రమేష్

చిలకలూరిపేట మేజర్‌న్యూస్: నిన్న రాత్రి పసుమర్రు గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న కుటుంబాలను జనసేన పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ బుధవారం పరామర్శించి , మెరుగైన చికిత్స నిమిత్తం వారి వైద్య ఖర్చులకు 20వేల రూపాయలను ఆర్థిక సాయం అందించిన చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తోట.రాజా రమేష్ . వీరితోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, రూరల్ మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ భాషా, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, షేక్ సమీర్, పాలచర్ల సాయి రెడ్డి తదితరులు పరామర్శించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వినుకొండ మేజర్‌న్యూస్: గవ్నమెంట్ బాయ్స్ హై స్కూల్ లో అఖిల్ కలామ్ థేరిసా సేవ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఆమెను ఆదర్శం గా తీసుకొని పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్(స్టడీ మెటీరియల్) విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఎం ఈ ఓ జప్రుల్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగినది సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకునీ సేవా కార్యక్రమాలు ఉచితముగా నిర్వహిస్తు న్నట్లు సేవా సొసైటీ వ్యవస్థాపకురాలు ఛందోలు నాగవాణి తెలిపారు. భారతీయ సంఘసంస్కర్త మొదటి ఉపాధ్యాయిని రచయిత్రి కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి ఉందని సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటో తేదీన పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తన తమ సామాజిక బాధ్యతగా విశ్వసించి నూతన వ్యవస్థ కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి, తన భర్త తో కలిసి సమిష్టిగా పోరాటం చేసింది. సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని నిరుపేద విద్యార్థులకు విద్యార్థినిలకు ఉచితంగా ట్యూషన్స్ నిర్వహిస్తూ ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ అనేకులకు సహాయం చేస్తూ తమ సేవా సొసైటీ పనిచేస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.హవిల, జ్యోతి రాణి జాకబ్, జయశ్రీ అరవింద్, వెంకటేశ్వర్లు, సుదర్శనీ సౌజన్య, విశాలాక్షి,అరుణ, నాగరాజు విజయ్ లు పాల్గొన్నారు.



## ఆటో బైకు డీ ఒకరు మృతి



మాచర్ల, మేజర్‌న్యూస్: ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామం వద్ద బుధవారం వారం చేసుకుంది. ఉదయం సుమారు 9 గంటల సమయంలో కంభంపాడు గ్రామం నందు ఏపి 07టిడి 8157 నెంబరు గల అప్పి ఆటో మాచర్ల నుండి సరుకులు తీసుకుని వెళ్తుండగా రెంటచింతల గ్రామంనకు చెందిన ఏపి39ఎం పి 9032 నంబరు గల పల్సర్ బైక్ కంభంపాడు గ్రామ మెయిన్ సెంటర్ నందు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి.ఈ ఘటనలో పల్సర్ బైక్ నడుపుతున్న రెంటచింతలకు చెందిన తిక్క కోటేశ్వరరావు మృతి చెందాడు. రూరల్ ఎస్సై రాజశేఖర్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్యాల ముగ్గుల పోటీలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్:ఈనెల 11న సెయింట్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద చెరువు, లెనిన్ నగర్ ,9కా లైన్ నందు ఆఫీస్ దగ్గర సంక్రాంతి పండుగను పురస్కరించు కొని సెయింట్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ మరియు సాధన చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరుగును. మొదటి బహుమతి 2500 రెండవ బహుమతి 2000 మూడవ బహుమతి 1500గా నిర్ణయించడమైనది. ఈ ముగ్గుల పోటీలో పాల్గొనదల్లచిన వారు చేయవలసిన ఫోన్ నెంబర్స్ 9000459211, 9440937956 ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదు మధ్యాహ్నం రెండు గంటలకి ముగ్గులు పోటీలు ప్రారంభమవుతాయని సంస్థ అధ్యక్షులు వంకాయలపాటి రవి తెలిపారు.

## ఘనంగా శ్రీ శారదమాత జయంతి



మాచర్ల, మేజర్‌న్యూస్: శ్రీ రామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మంగళవారం మాచర్ల మండలం, కంభంపాడు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో శ్రీ శారదమాత 171వ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణా సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా శ్రీ శారదమాత చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ శ్రీ శారదామాతను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్ధులు శారదామాత ఆశయాలైన త్యాగము, సేవా, భక్తి మార్గాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్ మాస్టర్ ఆర్. విజయకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ జబ్బార్, ప్రసాద్, రామచంద్రమోహన్, హనుమరెడ్డి, సైదమ్మ, ప్రభావతి, రజిని, రాఘవయ్య, వెంకటేశ్వర్లు, సేవా సమితి సభ్యులు మహేష్ రెడ్డి, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రవి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతి



చిలీకలూరిపేట, మేజర్‌న్యూస్: చదువుల తల్లి భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమం చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే శ్రీమతి సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాల వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి సమైక్యాంధ్ర బిసి సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ మద్దుల వెంకట కోటయ్య పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయుని అని అట్టడుగు వర్గాలకు విద్య అనేది చాలా అవసరమని విద్య నేర్పించాలని ఎన్నో కష్టాలు పడినారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావు, ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు, రాష్ట్ర సంచార జాతుల సంగం గౌరవాధ్యక్షురాలు తెప్పలి కాసులు, కమిటీ సభ్యుడు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు పోలూరి ఆంజనేయులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఉండవల్లి కోటేశ్వరరావు, ఆనంగి కోటేశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పొన్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి



వినుకొండ, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ ఎంఐఎం పార్టీ మరియు అఖిలపక్ష పార్టీ నాయకులు మరియు ప్రజా సంఘాల నేతల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి అని స్థానిక తహాసిల్దార్ను కలసి వినతి పత్రం అందజేశారు. అని మజ్లిస్ పార్టీ నాయకులు బాజీద్ తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మజ్లీస్ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగులు వేలకు వేలు వెచ్చించి కోచింగ్ సెంటర్లలో కొన్ని సంవత్సరాలుగా చదువుతూ ఉద్యోగాల కొరకు ఎదురు చూస్తున్నా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే వారి తల్లిదండ్రులు వారిపై ఇల్లు గడవక పోయినా అప్పులు చేసి ఇతర ప్రాంతాల్లో దూరంగా చదివి స్తున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి విద్యార్హతలను బట్టి సరైన ఉద్యోగం కోసం నిరీక్షిస్తు న్నారు. ఏ ఏడాదికా ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ వంటివి ప్రకటించ కపోవడంతో వయోపరి మితి మించిపోయి అర్హతను కోల్పోతు న్నామని నిరుద్యోగ యువత వాపోతు న్నారని, ఇప్పటికే చాలామంది నిరు ద్యోగులు చేసిన అప్పుల భారం భరా యించ లేక చాలీచాలని జీతంతో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్నారు.కొంతమంది స్వయం ఉపాధి మార్గాలలో జీవనం సాగిస్తున్నారు. అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తాము అని నాడు హామీ ఇచ్చిన విషయం మీకు గుర్తు చేస్తూ ఈ విషయం స్థానిక ఎమ్మార్వో రాష్ట్ర ప్రభుత్వం మరియు పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచర్ పోస్టులు (మెగా డీఎస్సీ) భర్తీ చేయాలి అని వినుకొండ మజ్లీస్ పార్టీ అఖిలపక్ష పార్టీ నాయకులు మరియు ప్రజా సంఘాల నేతల ద్వారా డిమాండ్ చేశారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ఖండించారు.తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారు అని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ నాయకులు బాజీద్,కలాముద్దీన్ ఆయాజ్, నబి, జనసేన పార్టీ నాయ కులు అభిమన్యు,సిపిఐ నాయకులు మారుతి వరప్రసాద్,రాము,బుదాల శ్రీను, టిడిపి నాయకులు అయుబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు,ప్రసాద్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు తోట ఆంజనే యులు,ఫిరోజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, మాల మహానాడు నాయకులు కీర్తి పార్టీ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సావిత్రీ భాయి పూలే స్ఫూర్తితో పనిచేయాలి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ జాతీ య మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ఆర్వీఎస్ హై స్కూల్ నందు మండల. పట్టణ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయుల సమావేశం జరిగింది. మండల విద్యా వనరుల కేంద్రం ఆద్వర్యంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు మహాత్మా జ్యోతీరావు పూలే సతీమణి చదువుల తల్లి సావిత్రీ భాయి పూలే 193వ జయంతి సందర్భంగా మండల విద్యా శాఖాధికారులు కె.లక్ష్మి , వి వి యస్ రత్న కళ పాల్గొని మాట్లాడా రు.. ఇటీవల పల్నాడు జిల్లా బాలోత్సవం లో అత్యధికంగా బహుమతులు పొందిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ టి కుమారీ ని ఘనంగా సత్కరించారు. చిలకలూరిపేటమండల ఉర్దూ పాఠశాల రాజాపేట ఉపాధ్యాయురాలు షేక్ జహా బేగం నీ కూడాసత్కరించారు ఈ సందర్భంగా కే లక్ష్మి మాట్లాడుతూ సావిత్రీ భాయి పూలే మొట్టమొదటి బాలిక విద్యాలయం స్థాపించి స్త్రీ లు పురుషులతో సమానంగా చదువుకోవడానికి కృషి చేశారన్నారు. ఆమె ఎన్నో ఒడదుడుకులను ఎదుర్కొని బాలికలకు విద్యనందించారన్నారు. తొలుత సావిత్రీ భాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో ఆర్వీఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వేంకటేశ్వర రావు,.మండల, మున్సిపల్ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సంజీవరెడ్డి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నెమలిరెడ్డి బజారు 2 సచివాలయం నందు బాబు జగ్జీవన్ రావ్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరం అందత్వ నివారణ విభాగం జిల్లా అధికారిని డాక్టర్ భువనేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. ఈ వైద్య శిబిరంలో 224 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యులు పి.అనిల్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు . అలాగే ఈ వైద్య శిబిరం లో కంటి వెలుగు కార్యక్రమం లో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 20 మందికి కళ్లజోళ్లు అందించడం జరుగుతుంది అన్నారు. వైద్య శిబిరం లో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్ కతెరపు వాసుదేవ రెడ్డి, పసుపులేటి కుమార్, వైసిపి నాయకులు గొట్టిముక్కల పవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, కంటి వైద్య అధికారులు ఆంజనేయులు, ఆరోగ్య పర్యవేక్షకులు పి విజయ కుమారి,పట్టణ ఆరోగ్యకేంద్రం సిబ్బ ంది, సచివాలయ అడ్మిన్ ప్రభుతేజ, వార్డు ఎడ్యుకేష న్, డేటా ప్రాసెసర్ కే .విసుధీర్ కుమార్, షేక్ ఇబ్రహీం, వార్డు హెల్త్ సెక్రటరీలు లత, సైదమ్మ, శకుం తల, సీతామ హాలక్ష్మి, రమాదేవి, స్వర్ణ లత, అశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీలు కలెక్టరేట్ ముట్టడి

నరసరావుపేట, మేజర్‌న్యూస్ తమ సమస్యల పరిష్కారం కోసం గత 23 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్ వాడీలు బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రధాన గేటు మూసివేసి అంగన్వాడీలను కలెక్టర్ కార్యాలయంలో లోపలికి రానీయ కుండా అడ్డగించారు. దాంతో ప్రధా న గేటు ముందే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సమ్మెలో భాగంగా రాష్ట్ర వ్యాప్త పిలుపుకు స్పందనగా ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి నట్టు అంగన్వాడీ సంఘాల నాయకులు తెలిపారు. పోలీసులు అంగన్వాడీలను అడ్డుకునే ప్రయత్నం చెయ్యటంతో ఒక దశలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఉదయం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు తరలివచ్చారు. అంగన్వాడీల కలెక్టరేట్ల ముట్టడితో చాలా చోట్ల కలెక్టర్ కార్యాలయానికి వచ్చే రహదారులు అంగన్ వాడీ కార్యకర్తలతో నిండిపోయాయి. అంగన్ వాడీల కలెక్టరేట్ ముట్టడి పిలుపులో పోలీసు శాఖ అప్రమత్తమై కలెక్టర్ కార్యాలయాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. పెద్ద సంఖ్యలో మహిళా పోలీసులను మోహరించారు.జగన్ సర్కార్ ఈనెల ఐదో తారీకులోపు విధులకు హాజరు కావాలని హుకుం జారీ చేసినప్పటికీ అంగన్వాడీ కార్మికులు భయపడకుండా ముట్టడి కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం...సాధించాల్సిన లక్ష్యాలు

**కాలం చెక్కిలిలో మరో సంవత్సరం కరిగిపోయింది. ఇంకో సంవత్సరం బోనస్‌గా వచ్చింది. కాలం కరిగి పోయినప్పుడల్లా ఒకలాంటి భయం వేస్తుంది. ఎందు కంటే కాలం తిరిగిరాదు కనుక. మరి గత కాలంలో అంటే గత సంవత్సరంలో మనం ఏం చేసాము? ఎలాంటి జీవితాన్ని గడిపాం? రాబోయే కాలంలో మన జీవితాన్ని ఎలా మలచుకోగలం? అన్న విషయం పై దృష్టి పెట్టాల్సి ఉంది.**

ముఖ్యంగా ఉభయ రాష్ట్రాలలోని నిరుద్యోగ యువతకు 2023 సరిగ్గా కలసిరాలేదు. నిజానికి 2023 సంవత్సరం అంతా ఇరురాష్ట్రాల యువత ఒకరకమయిన ఆందోళనతోనే గడిపారు. తెలంగాణాలో నోటిఫికేషన్లు వచ్చి ఉండి కూడా, పరీక్షలు నిర్వహించలేని పరిస్థితులు, ఇక ఆంధ్రాలో నోటిఫికేషన్లు వెలువడకపోవటం అనే స్థితి వల్ల నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగింది. ఆంధ్రాలో విచిత్రంగా డిసెంబరు 2023 చివరలో నోటిఫికేషన్లు అన్నీ ఒకేసారి విడుదల అయ్యాయి. దీనితో ఉద్యోగార్థులు ఒకలాంటి తికమకకు లోనవుతున్నారు. ఉద్యోగాలకు అన్ని నోటిఫికేషన్లు కొద్ది రోజుల తేడాతో వెలువడటం వల్ల ఏ జాబ్‌కి దరఖాస్తు చేసుకోవాలో అర్థం కాని ఆందోళన పరిస్థితి. రాకపోతే నోటిఫికేషన్లు ఒక్క సారి కూడా రావు. వస్తేనో అన్నీ ఒకేసారి వెలువడ తాయి. ఇలా రావడం వెనుక ప్రయోజనం ఏమి ఆశిస్తారో తెలియదు కానీ, మొత్తానికి నోటిఫికేషన్లు వెలువడినాయి.

ప్రస్తుతానికి, నోటిఫికేషన్లు వెలువడి, పరిక్షలు జరగక, కొన్ని తేదీలు ప్రకటించి, మరికొన్ని తేదీలు ప్రకటించక ఒకరకమయిన అయోమయ పరిస్థితిని ఉభయరాష్ట్రాల ఉద్యోగార్థులు ఎదుర్కొంటున్నాయి. పోటీ పరీక్షల ప్రిపరేషన్ ప్రారంభించి, పరిక్ష రాసి, ఉద్యోగ సాధన చేసి... అనే ఈ మూడు దశలు దాటటా నికి సంవత్సరాలు పట్టడం దురదృష్టకరం.

**2024 కొత్త ఆశలు :**

తెలంగాణాలో అనూహ్యరీతిలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ గద్దెనెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు టి.ఎస్.పి.ఎస్.సి.ని ప్రక్షాళన చేయడం ప్రారంభించారు. గవర్నర్‌ని కూడా రంగంలో దించారు. జనవరి మొదటి వారం (2024)న జరగవలసిన గ్రూప్-2 పరీక్షను కూడా రద్దు చేసారు. కనుక కొత్త తేదీలు ప్రకటించవలసి ఉన్నది. అలానే గ్రూప్-1కి కూడా (2 సార్లు ప్రిలిమ్స్ నిర్వహించిన వాటికి) కొత్త తేదీలు వచ్చే అవకాశం ఉన్నది. పరిక్షలు జరిగి ఉద్యోగాల సాధనకు ఎంతగానో నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు. నూతన సంవ త్సరం లోనయినా తమ ఆశలు నెరవేరాలని వారు బలంగా కోరుకుంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నిరు ద్యోగ యువత పోరాడంగా, పోరాడంగా చివరకు అది కూడా సంవత్సరం చివరకు నోటిఫికేషన్లు వచ్చాయి. అత్యధికంగా ఉద్యోగార్థులు పోటీ పడే గ్రూప్-2, గ్రూప్-1లు వెలువడినాయి. ఇంకా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లకి కూడా ఉద్యోగ ప్రకటనలు వెలువడినాయి. గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షను ఫిబ్రవరి25, 2024న తప్పకుండా నిర్వహించ నున్నట్లు ఎ.పి.పి.ఎస్.సి. ప్రకటించింది. ఈ ప్రిలిమ్స్ దిశగా ఉద్యోగార్థులు గట్టిగా సన్నద్ధమవు తున్నారు. ఒక ఉద్యోగం వందల జీవితాలను మారు స్తుంది. కనుకనే ప్రభుత్వ కొలువులకు అంత డిమాండ్.

సరే, వెనకో, ముందో రెండు రాష్ట్రాలలో గ్రూప్స్‌కి చెందిన మరియు మరి ఇతర నోటిఫికేషన్లు కూడా వచ్చి ఉన్నాయి. ఇపుడు మనం చేయవలసిన కర్తవ్యం ఈ కొత్త సంవత్సరానికి ప్రధానంగా ఓపిక తెచ్చుకొని ప్రిపేర్ కావడం. ఫ్రెషర్స్‌కి ఇబ్బంది ఉండదు. నూతనోత్తేజంతో ఉంటారు. సీనియర్స్ మాత్రం కొద్దిగా ఓపిక తెచ్చు కోండి. రణమో, శరణమో అన్న చందాన ప్రిపేర్ అవ్వండి. సంవత్సరాలు గడుస్తున్నాయి. వయసులు అయిపోతున్నాయి. జాగర్తగా, మెంటల్ బ్యాలెన్స్‌తో ప్రిపరేషన్ చేయండి. మన ప్రయత్నం మనం చేద్దాం. అది కూడా నిండుగా చేద్దాం.

తెలంగాణాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువతలో మళ్ళీ ఆశలు మొలకెత్తాయి. ఆ దిశగా ఉద్యోగార్థులు ప్రిపరేషన్ చేస్తున్నారు. గవర్న మెంట్ కొలువు కావాలనే గట్టి పట్టుదల వారిలో ఉన్నది. ఈ 2024లో నిరుద్యోగ యువత అందరికీ మంచి జరగాలి. ప్రభుత్వాలు కూడా ఎన్నికలప్పుడే నోటిఫికేషన్లు కాకుండా తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లాగా వార్షిక ఉద్యోగాల కాలెండర్‌ను ముందే ప్రకటించాలి.

పబ్లిక్ సర్వీస్ కమి షన్ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ. దాని మెకా నిజం దాని కుంటుంది. ప్రభుత్వం ద్వారా ఖాళీ లను తెప్పించుకొని, నిరు ద్యోగ యువత కొర కు ఉద్యోగాలు నింపు తుండాలి. ఉభయ తెలుగురాష్ట్రాల ఉద్యో గార్థులు మరీ మరీ కోరేదే మంటే దయ చేసి జాబ్స్ కాలెండర్ ను విడుదల చేయాలి. ఇలా చేస్తే ఉద్యోగా ర్థులు ముందు గానే గవర్నమెంట్ కొలు వులకు సమాయత్తం అవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇష్టం లేని వారు వేరే వృత్తుల్లోకి వెళ్ళిపోతారు. నాన్చు డు ధోరణి ఉండదు. విషయం క్లియర్‌గా, స్పష్టంగా ఉండాలి. దేశవ్యాప్త నియామక కాల సంస్థ యు.పి.యస్.సి. కాలెండర్ ఇచ్చి ప్రణా ళికా బద్ధంగా వ్యవహరిస్తున్నప్పుడు రాష్ట్రాల సర్వీస్ కమి షన్‌లు అదే పనిని చేయడానికి ఎందుకు కష్టపడుతు న్నాయో అర్థం కాదు. చిత్తశుద్ధి ఉండాలి.

**ప్రిపరేషన్‌ని కంటిన్యూ చేయండి :**

తప్పదు. ప్రిపరేషన్ చేయవలసిందే. మనకు చేతన యిన పని ఇది. కనుక ప్రిపరేషన్ చేద్దాం. అవకాశం వచ్చింది. పరిక్ష రాద్దాము. తరువాత సంగతి తరువాత. ముఖ్యంగా తెలంగాణాలో యువత చాలా ఓర్పు పట్టారు. ఇంకా కొద్దిగా ఓర్పు కావాల్సిందే. నూతన ప్రభుత్వం టి.ఎస్.పి.ఎస్.సి. ప్రక్షాళన చేపట్టింది. కనుక మనకు



మంచిరోజులు వచ్చినట్లేనని గుర్తించండి. అందుకే ప్రిపరేషన్ అనే ప్రక్రియని గాడిన పెట్టాలి. ఎట్టి పరిస్థితు ల్లోను జాబ్ కొట్టి తీరాలి. ఎ.పి.లో నోటిఫికేషన్‌లు వచ్చాయి కనుక ఏ పరీక్షకి ప్రిపేరవ్వాలో ముందే మన సుని స్థిరపరచుకొని దానిమీదే దృష్టి పెట్టి జాబ్ కొట్టాలి.

**ఒక ఫ్యాకల్టీ - ఒక మెటీరియల్ :**

పదిమందిలో పడిన పాము చావదు అన్నట్లుగా మనం తెల్లారిలేస్తే రకరకాల యూట్యూబ్ వీడియోలు, మెటీరియల్‌లతో ప్రశ్నార్థకం అవుతున్నాం. పదిరకాల యూట్యూబ్ వీడియోలు, మెటీరియల్స్ చదవడం వల్ల, చూడడం వల్ల గందరగోళం తప్ప ప్రయోజనం ఉండదు. ఒక గురువుని నమ్మండి, ఒక మెటీరియల్‌ని చదవండి. చదివేది క్షుణ్ణంగా చదవండి. అర్థవంతంగా చదవండి. రకరకాల పుస్తకాలతో ఆగమాగం అవ్వద్దు. ఉద్యోగ సాధన అనేది సవాళ్ళతో కూడినది. ప్రిపరేషన్ చేసేట పుడు ఒక్కసారి అమాంతం ఆత్మవిశ్వాసం తగ్గిపోతూ ఉంటుంది. చిరాకు వస్తుంది. కానీ మెల్లగా దానినుండి బయటపడాలి. కొన్ని మోటివేషన్ వీడియోలు, మనమున్న క్లిష్టమయిన పరిస్థితులను ఒక్కసారి ఊహించుకోండి. మళ్ళీ లక్ష్యం జర్రిగొడ్డు పాకినట్టు పాకుతుంది. మళ్ళీ ఛార్జ్ అవుతాం. చదవడం మొదలు పెడతాం. నేను గట్టిగా చెప్పేదేమంటే మీ ప్రిపరేషన్ మొత్తంలో మీరు ఒక యుద్ధం చేసే సైనికుడు. శత్రువుసు ఓడించేవరకు యుద్ధం చేయవలసిందే. గెలవవలసిందే. అందుకు ఆయుధాలు మంచి పుస్తకాలు, మంచి గైడెన్స్.

ఒక్కసారి మన లక్ష్యానికి మన మనస్సుకి- సహక రించని శరీరానికి మధ్య ఘర్షణ జరుగుతూ ఉంటుంది. మంచి అలవాట్లతో శారీరక బాధను అధిగమిస్తూ మనసుని లక్ష్యానికి దగ్గరగా జరపగలిగితే అనుకున్నది సాధించగలం. మనలో కొంతమంది 'ఆ!, ఎక్కడ చదు వుతాం.' అని ఆరంభదశలోనే చేతులెత్తేస్తారు. ప్రిపరే షన్‌లో దిగితే కదా తెలిసేది. ఒడ్డున నిలబడి నోటి కొచ్చి నట్లు మాట్లాడుతారు. కానీ మీరు గమనిం చారో లేదో, ప్రిపరేషన్‌లో మనం మునిగి తేలుతున్నపుడు ఆ ఆనందాన్ని అనుభవించగలం.

**రిమెంబర్ :**

ప్రస్తుతం పోటీ పరీక్షల్లో మూడు రకాలయిన ప్రశ్నలను అడుగుతున్నారు. వానిలో ఒకటి రిమెంబర్ ప్రశ్న. అంటే డైరెక్టుగా అడిగే ప్రశ్న. మెమరీతోటి దీనికి జవాబు గుర్తించగలం. ఒకరకంగా రిమెంబర్ ప్రశ్న చాలా ప్రమాదకరం. ఎందుకంటే తెలిస్తేనే జవాబు గుర్తించగలం. లేకపోతే బిట్టు పోయిద్ది.

**అండర్‌స్టాండ్ ప్రశ్నలు :**

ఇది విషయ అవగాహనకు సంబంధించినది. కాన్సెప్ట్ బేస్డ్ ప్రశ్నలు. మనం చదివే సబ్జెక్టును లోతుల్లోంచి అవగాహన చేసుకుంటేనే వీటికి జవాబు గుర్తించగలం.

**అప్లికేషన్ ప్రశ్నలు :**

వీటినే అప్లయి ప్రశ్నలు అంటాం. అంటే 'ఎ' నిజం, 'ఎ,బి' నిజం, 'ఎ,బి,సి,డి' నిజం... ఇలా అడిగే ప్రశ్నలు. ఈ మూడు రకాల ప్రశ్నలను మనం అవగాహన చేసు కుంటే గానీ ప్రిపరేషన్ పద్ధతిని మార్చలేం. అలా కాక 'చదివేసి, అక్కడ అడిగే ప్రశ్నలకు ఏదో ఒకటి పెడదాం, జాబ్ వస్తే వస్తది' అనేది నమ్మవద్దు. ప్రిపరేషన్ వ్యూహాల ను మార్చండి. అపుడు మన ప్రిపరేషన్ సులువవుతుంది.

**2024** : మీ జీవితాల్లో స్థిరత్వం నింపాలి. తద్వారా ఆనందం నింపాలి. మీరనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. సర్కారీ నౌకరీని సాధించాలి. దానిద్వారా మీకు 62 సంవత్సరాలు వచ్చే వరకు జనాలకి సేవలు చేయాలి. ఉద్యోగం సాధించిన తర్వాత ఆ జాబ్‌లో లంచాలు తీసుకోవద్దు. వాటికి అలవాటు పడొద్దు. ఊరికినే వచ్చిన డబ్బులు మనకు బాగుండొచ్చు. సంతోషాన్ని కలిగించవచ్చు. కానీ ఆ డబ్బులు మీకు ఇచ్చిన వారి చేతులలోని నరాలను చూడండి. అవి ఎంత ఎర్రగా ఉంటాయో! వాళ్ళ కళ్ళల్లోని జీరను చూడండి. అవి ఎంత ఎర్రగా ఉంటాయో. రక్తాన్ని ధారబోసి సంపాది ంచిన డబ్బులవి. కనుక పైసా తీసుకోవద్దు. ప్రజలకి ఉపయోగపడాలి. ప్రజలను మార్చాలి. వారి జీవన ప్రమా ణాలను పెంచాలి. అప్పుడే మీరు సాధించిన జాబ్ యొక్క సార్థకత. నేను గమనించాను. నావద్ద చదువుకున్న వారు నేడు మంచి మంచి జాబుల్లో ఉన్నారు. వ్యవస్థను మార్చే పనిలో ఉన్నారు. వ్యవస్థను జనాల వద్దకు తీసు కెళ్ళేవారున్నారు. కానీ కొంతమంది చాలా చిన్న వయసు లోనే లంచాలు ప్రారంభించారు. ఇలాంటి సంఘటనలను నేను చాలా దగ్గరగా చూసాను. బాధేసింది. మీరు ఆ పని చేయవద్దు. ప్రజల బాధలను తొలగించండి.

ఈ నూతన సంవత్సరం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, మీ కలలు నెరవేరాలని మీ అన్నయ్య, హిస్టరీ రఫీ సార్.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**TAMIL NADU PUBLIC SERVICE COMMISSION**

**Annual Planner - Programme of Examinations - 2024**

| S.No | Name of the Post / Examination | Tentative No. of Vacancies | Tentative Month of Notification | Tentative Month of Examination |
|---|---|---|---|---|
| 1 | Combined Civil Services Examination - IV (Group IV Services) | Will be announced at the time of Notification | January 2024 | June 2024 |
| 2 | Assistant Director (Women only) in the Social Welfare and Women Empowerment Department | 2 | February 2024 | May 2024 |
| 3 | English Reporter in Tamil Nadu Legislative Assembly Secretariat | 6 | February 2024 | May 2024 |
| 4 | Forest Guard and Forest Watcher in Forest Department | 1264 | March 2024 | June 2024 |
| 5 | Combined Civil Services Examination - I (Group I Services) | 65 | March 2024 | July 2024 |
| 6 | Combined Engineering Subordinate Services Examination | 467 | April 2024 | July 2024 |
| 7 | Combined Legal Services Examination | 25 | April 2024 | July 2024 |
| 8 | Forester in Forest Department | 118 | May 2024 | August 2024 |
| 9 | Combined Geology Subordinate Services Examination | 5 | May 2024 | August 2024 |
| 10 | Combined Civil Services Examination - II (Interview and Non Interview Posts) (Group II and IIA Services) | 1294 | May 2024 | August 2024 |
| 11 | Combined Science Services Examination | 96 | June 2024 | September 2024 |
| 12 | Combined Statistical Subordinate Services Examination | 23 | June 2024 | September 2024 |
| 13 | Combined Physical Education Services Examination | 12 | July 2024 | October 2024 |
| 14 | Combined Research Assistant Subordinate Services Examination | 1 | July 2024 | October 2024 |
| 15 | Archaeological Officer and Assistant Archaeological Officer in Archaeology Department | 14 | July 2024 | October 2024 |
| 16 | Civil Judge in the Tamil Nadu State Judicial Service | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 17 | Combined Accounts Services Examination | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 18 | Combined Library Services Examination | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 19 | Combined Engineering Services Examination | 47 | September 2024 | January 2025 |

**Note :**

1. This planner is tentative so as to enable the candidates to prepare themselves for the examination.
2. There may be addition or deletion to examinations mentioned in the planner.
3. The vacancies indicated are liable for modification before or after the examination.
4. The scheme of examination and syllabus are available in the Commission's website www.tnpsc.gov.in, which are also subject to modification till the date of publication of Notification.
5. Please visit the Commission's website for updates regarding notification.
6. The date of publication of results for the written examination, oral test and counselling will be informed in the Notification for the examination.

ఇదుగో ఈ పైపట్టిక చూడండి. 2024 సంవత్సరానికి 2023 డిసెంబరు లోనే తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ కేలండర్ ఇచ్చింది. ఇందులో ఒక పాయింట్ ఆసక్తికరం చూడండి. అదేమంటే "ఈ జాబ్ ప్లానర్ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వారిని ముందే సమాయత్తం చేస్తుంది. ఇలా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ మనం త్వరలోనే జాబ్ ప్లానర్ చూడగలం..!



# చాలీచాలని స్థలంలో నిదానంపాటి అమ్మవారి గుడి !



**వసతుల కల్పనకు స్థల సమస్య అడ్డంకి**

**స్థల సేకరణ విస్మరించిన దేవాదాయ శాఖ**

**మాస్టర్ ప్లాన్ అమలు చేయాలంటే స్థల సేకరణ జరగాల్సిందే.**

దుర్గి, మేజర్ న్యూస్: అడిగోప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి స్థల సేకరణ అడ్డంకిగా నిలిచింది. వారం వారం వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్న స్థల భావంతో సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. అంచనాకి మించిన ఆదాయం వస్తున్న సౌకర్యాలు కల్పనలో దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వహిస్తుంది. ముఖ్యంగా స్థల సమస్య కారణంగానే ఈ సమస్య వస్తుంది. కోరికలు తీర్చే మహిమనితురలుగా భక్తుల పాలిట కొంగు బంగారమైన అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవాలయం 2009 వరకు వంశీకులు ఆధీనంలో ఉండేది. ఆలయ అభివృద్ధిని గుర్తించిన ప్రభుత్వం 2009లో ఆలయాన్ని దేవ దాయశాఖ స్వాధీనం చేసుకుంది. అప్పటివరకు రూ.24 లక్షలు ఆదాయం ఉన్న ఆలయం ప్రస్తుతం గుడి ఆదాయం సుమారు వార్షికనికి 5 కోట్లకి చేరింది. ఆదాయం పెరిగిన అందుకు తగ్గట్లు భక్తులకు సౌకర్యం కల్పించడంలో దేవాదాయ శాఖ పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుంది. గుడి ప్రాంగణం 10.55 ఎకరాలు ఉండగా దానిలో కొంత అక్రమణలకు గురైంది. భక్తుల సంఖ్య వేలాదిగా పెరిగిన సౌకర్యాలు కల్పించాలి అంటే స్థల సమస్య ఎదురవుతుంది. భక్తుల సౌకర్యార్థం ఉన్న స్థలంలోనే దేవదాయ శాఖ ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్లు, అన్నదానం, లడ్డు పోటు, కేశఖండనశాల, గోశాలను ఏర్పాటు చేశారు. దేవాలయం చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేశారు. ఉన్న వసతులు సరిపోక భక్తులు మండుటెండల్లోనే పంగ్గళ్ళు చేసుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. సరైన రోడ్డు మార్గం కూడా లేకపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల రాకకు తగ్గట్టు దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి అంటే స్థల సమస్య వెంటాడుతుంది. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలంటే ఇప్పుడున్న స్థలానికి తోడు మరో 20 నుండి 25 ఎకరాల స్థలం కావాల్సి ఉంది. దేవాలయం అభివృద్ధిలో భాగంగా గతంలో ఏర్పాటుచేసిన అభివృద్ధి పనులకు తోడు ఇటీవల రూ-2.50 కోట్లతో ఐదు అంతస్తు రాజగోపురం, రూ-1.20 కోట్ల రూపాయలతో భక్తుల వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చాలీ చాలని స్థలంలోనే గోశాలను ఏర్పాటు చేశారు. గోశాల పెంపు, అదనపు వసతి గదులు, కళ్యాణ మండపం, సిబ్బంది గృహవసతి కల్పించి భక్తుల రాకకు తగ్గట్టు అభివృద్ధి చేయాలంటే స్థల సేకరణ తప్పనిసరి. దేవాలయం చుట్టూ రైతుల పంట భూములు ఉన్నాయి. దేవాలయం అభివృద్ధికి రైతుల నుండి భూసేకరణ చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. నిత్యం అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచి కాక సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారు. జాతర సమయంలో లక్షల్లోని భక్తులు వస్తుంటారు.







అందుకు తగ్గట్టు రోడ్డు మార్గం, రవాణా సౌకర్యాలు కల్పించాల్సి అవశ్యకత ఉంది. రోడ్డు మార్గం సరిగ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రహదారిని అడిగోప్పల నుంచి అమ్మవారి దేవస్థానం వరకు విస్తరింప చేసి రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలంటే దేవదాయ శాఖ స్థల సేకరణ చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేవాలయం అభివృద్ధికి గత 5 సంవత్సరాల నుంచి స్థానిక శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కృషి ఎంతో ఉంది. భక్తుల సౌకర్యార్థం ప్రసాదం పోటు, అన్నదాన భవనం, సిసి రోడ్లు, కేశఖండనశాల, గోశాల, ప్రహరీ నిర్మాణాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీగిరి రాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటివరకు దేవదాయ శాఖలో ఏ గ్రేడ్ ఉన్న అమ్మవారి ఆలయం ప్రస్తుతం ఏసి గ్రేడ్ స్థానానికి చేరింది. ఆలయం అభివృద్ధి చెందాలంటే స్థల సేకరణ ఎంతైనా అవసరం. అందుకు శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని భక్తులు కోరుచున్నారు.

# రెండో రోజు అదే జోరు

## ఎమ్మెల్యే గోపిరెడ్డి పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

## పారిశుధ్య కార్మికుల టెంట్ ధ్వంసం

నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేటలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె బుధవారం కొనసాగింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూడా రెండో రోజు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రధాన రహదారుల్లో, గాంధీ పార్కు సమీపంలో పేరుకుపోయిన చెత్తని డాక్టర్ల ద్వారా తరలించారు. మునిసిపాలిటీలో ఉన్న పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికుల చేత ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ కార్మికులు సమ్మెలో లేరు. సమ్మెలో ఉన్నది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు మాత్రమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సిపిఐ సిపిఎం కమ్యూనిస్టు సంఘాల నేతల కనుసన్నల్లో సమ్మె చేస్తున్నారని అన్నారు. వీళ్ల తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి అమ్ముడు పోయారని విమర్శించారు. పట్టణంలో పేరుకు పోయిన పారిశుధ్యన్ని మేము శుభ్రం చేస్తుంటే సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుపడుతున్నారని అన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.




నరసరావుపేట మున్సిపాలిటీ ముందు పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్న టెంపుల్‌ను మంగళ వారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. నిన్న పారిశుధ్య కార్మికు లకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి మధ్య ఘర్షణ జరిగింది. ఎమ్మెల్యే పైన పారిశుధ్య కార్మిక నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే తరపు అనుచరులు తమ టెంట్‌ను ధ్వంసం చేశారని సంఘ నాయకులు అంటున్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.



**పారిశుధ్య కార్మికుల సమ్మె టెంట్ ధ్వంసం**





## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలోని శ్రీ బాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు చేశారు. బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకొని ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రత్తిపాటికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో అందరు ఆరోగ్యం, ఐశ్వర్యాలతో జీవనం సాగించాలని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారికి ప్రజలపై కనికరం, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కలిగించాలని ప్రార్థించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో కష్టాలు, సమస్యలే ఉన్నాయన్నారు. దుఃఖం తప్ప మరొకటి లేదని.. కనీసం ఈ సంవత్సరంలోనైనా వైకాపా పాలన నుంచి విముక్తి లభించి ప్రజలకు శుభం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ఎడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.